TIMES OF VARTHA (30-06-24)ffF_times of varha main (13-2).qxd 6/30/2024 7:54 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | ఆదివారం, 30 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 347 | పేజీలు 07 | వెల : 6/-


# డీఎస్ కన్నుమూత

- కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స
- భౌతికకాయంపై కాంగ్రెస్ జెండా
- ప్రభుత్వ లాంఛనాలతో నేడు నిజామాబాద్‌లో అంత్యక్రియలు
- హాజరు కానున్న సీఎం, మంత్రులు
- పలువురు ప్రముఖుల సంతాపం



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ (డీఎస్) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శనివారం తెల్లవారు జామున 3.30 గంటలకు గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు ఎంపీ ధర్మపురి అరవింద్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు సంజయ్ నిజామాబాద్ నగర మేయర్‌గా పని చేశారు. చిన్న కుమారుడు అర్వింద్ బీజేపీ నిజామాబాద్ ఎంపీగా కొనసాగుతున్నారు. ఆయన భౌతికకాయంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు,, ఉపాధ్యక్షులు జి నిరంజన్ కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించారు. ప్రజల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు తీసుకొస్తారు. అక్కడ ఆయన భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు తరలించి రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు అంత్యక్రియల్లో పాల్గొంటారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ధర్మపురి శ్రీనివాస్ 1948 సెప్టెంబర్ 25న జన్మించారు. తన విద్యార్థి దశలోనే రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకుడి నుంచి అంచెలంచెలుగా ఎదిగారు. నిజామాబాద్ జిల్లాపై పూర్తి పట్టు సాధించారు. ఉమ్మడి ఏపీలో పీసీసీ అధ్యక్షుడిగా ఆయన రెండుసార్లు పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా, ఎంపీగా, రెండు సార్లు పీసీసీ అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పాటు పని చేశారు. 1989, 99, 2004లో వరసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. కొద్ది రోజుల పాటు ప్రభుత్వ సలహాదారుగా కొనసాగారు. ఆపై రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. ఆ తర్వాత అనారోగ్య కారణాలతో రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇటీవల కాలంలో ఆయన కేసీఆర్‌తో విభేదించి సొంత గూటికి చేరారు. తన భౌతికకాయంపై కాంగ్రెస్ జెండా కప్పుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ గూటికి చేరినట్టు చెప్పారు. అదే నా చివరి కోరిక అంటూ తన సన్నిహితులతో అనేవారు. ఈ క్రమంలో గాంధీభవన్‌లో కాంగ్రెస్ జెండాను అవతనం చేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. డీఎస్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



# జయహో భారత్..

## రెండో సారి టీ20 ప్రపంచకప్ ముద్దాడిన టీమ్ఇండియా

- టీ20 ప్రపంచకప్ మనదే.. రెండోసారి విశ్వవిజేత
- 17 ఏండ్ల తర్వాత భారత్‌కు టీ20 ప్రపంచకప్
- ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ఉత్కంఠ విజయం
- సంబురాల్లో యావత్ దేశం
- ప్రముఖుల ప్రశంసల వెల్లువ

బ్రిడ్జ్‌టౌన్: భారత్ చిరకాల కల నెరవేరింది! అందినట్లే అంది చేజారుతూ వస్తున్న ప్రపంచకప్ ఎట్టకేలకు మన చెంతకు చేరింది. శనివారం ఆఖరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన టీ20 ప్రపంచకప్‌లో టీమ్ఇండియా ఏడు పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై చిరస్మరణీయ విజయం సాధించింది. తొలుత విరాట్ కోహ్లీ(59 బంతుల్లో 76, 6ఫోర్లు, 2సిక్సులు), అక్షర్‌పటేల్(31 బంతుల్లో 47, ఫోర్, 4సిక్సులు) బ్యాటింగ్‌తో భారత్ తొలుత 20 ఓవర్లలో 176/7 స్కోరు చేసింది. మహారాజ్, నోకియా రెండేసి వికెట్లు తీశారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 169/8 స్కోరు చేసింది. క్లాసెన్(27 బంతుల్లో 52, 2ఫోర్లు, 5సిక్సులు), డికాక్(39) రాణించారు. హార్దిక్‌పాండ్యా(3/20) మూడు వికెట్లతో విజృంభించగా, అర్షదీప్‌సింగ్(2/20), బుమ్రా(2/18) రెండేసి వికెట్లతో సత్తాచాటారు. అర్ధసెంచరీతో జట్టు విజయంలో కీలకమైన కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', 15 వికెట్లతో అదరగొట్టిన బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచాడు.

### కోహ్లీ, అక్షర్ అదుర్స్

తొలుత టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకున్నది. మెగాటోర్నీలో ఫామ్‌లేమితో సతమతమైన విరాట్ కోహ్లీ ఫైనల్ పోరులో సత్తాచాటాడు. జాన్సెన్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మూడు ఫోర్లు బాది తన ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పాడు. అయితే బౌలింగ్ మార్పుగా వచ్చిన లెఫ్టార్మ్ స్పిన్నర్ కేశవ్ మహారాజ్..టీమ్ఇండియాను ఆదిలోనే దెబ్బకొట్టాడు. వరుసగా రెండు ఫోర్లతో జోరు మీద కనిపించిన కెప్టెన్ రోహిత్‌శర్మ(9)తో పాటు వికెట్‌కీపర్, బ్యాటర్ పంత్(0)ను వెంటవెంటనే ఔట్ చేసి సఫారీ శిబిరంలో ఆనందం నింపాడు. తొలి రెండు ఓవర్లు ముగిసే సరికి టీమ్ఇండియా రెండు కీలక వికెట్లు కోల్పోయి 23 పరుగులు చేసింది.

మిగతా 7లో..

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శనివారం తెలంగాణలోని జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరిన పవన్ కల్యాణ్ మధ్యాహ్నం కొండగట్టు చేరుకున్నారు. ఆలయ వర్గాలు పవన్ కు సంప్రదాయరీతిలో స్వాగతం పలికాయి. అనంతరం, పవన్ ఇక్కడి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన మొక్కులు చెల్లించుకున్నారు. జనసేనాని పవన్ కల్యాణ్ ప్రస్తుతం వారాహి అమ్మవారి దీక్షలో ఉన్నారు. ఆయన గతంలోనూ కొండగట్టు వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఇవాళ కొండగట్టుకు పవన్ వచ్చిన నేపథ్యంలో, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పవన్ రాకతో కొండగట్టులో కోలాహలం మిన్నంటింది. ఆలయం వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న అభిమానులు నినాదాలతో హోరెత్తించారు. అందరికీ అభివాదం చేస్తూ పవన్ ముందుకు సాగారు. మార్గమధ్యంలో తుర్కపల్లి క్రాస్‌రోడ్స్ వద్ద జనసేన నాయకులు గజమాలతో ఆయనను సత్కరించారు.

### జనసేన ఎదుగుదలను ఆకాంక్షించిన డీఎస్

మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. డీఎస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. శ్రీనివాస్ మరణం బాధాకరమన్నారు. జనసేన పార్టీ ఎదుగుదలను డీఎస్ ఆకాంక్షించారని గుర్తుచేసుకున్నారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఉన్న డీఎస్ ఉమ్మడి రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి, ఉన్నత విద్య శాఖల మంత్రిగా సేవలందించారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బలంగా తన వాదం వినిపించారని కొనయాడారు.

# హెరిటేజ్ సిటీగా ఓరుగల్లు

- హైదరాబాద్‌కు సమాంతరంగా అభివృద్ధి
- ప్రత్యేక జోన్‌గా టెక్స్‌టైల్ పార్క్ ప్రాంతం
- ముఖ్యమంత్రి ర్టేవంత్‌రెడ్డి వెల్లడి
- నగరాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూ.6,115 కోట్లు అవసరం..



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో వరంగల్ నగరాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన ముఖ్యమంత్రి ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలందించాలన్నారు. జాతీయ రహదారికి కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు వుండాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌కు కనెక్టివిటీ వుండేలా రోడ్డు నిర్మాణం చేయాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. వర్షాలు పడ్డప్పుడు ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ మాస్టర్‌ప్లాన్ 2050 వరకు డిజైన్ చేయాలన్నారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం భూ సేకరణ చేపట్టాలని ఆదేశిం చారు. తాగునీరు లైన్స్‌ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక లు రూపొందించాలని కోరారు. నాలాల ఆక్రమణలపై చర్యలు చేపట్టాలని చెప్పారు. వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలన్నారు. రింగు రోడ్డు నిర్మాణంపై హన్మకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. సీఎం మాట్లాడుతూ.. రెండు దశల్లో 13 కిలోమీటర్ల వరకు చేపట్టనున్న రింగు రోడ్డు నిర్మాణానికి మొదట సత్వరమే భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. ఆ తర్వాతే నిర్మాణ పనులు చేయాలన్నారు.

### నగరాభివృద్ధికి రూ.6,115 కోట్లు అవసరం..

వరంగల్ నగరాభివృద్ధికి రూ.6,115 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్టు సీఎం చెప్పారు. మహిళా సంఘాలను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ శాఖల యూనిఫామ్‌లను మహిళా సంఘాలే తయారు చేసేలా బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. వరంగల్ నగర ముంపునకు శాశ్వత పరిష్కారం కోసం అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలన్నారు. నాలాల్లో పూడికను ఎప్పటికప్పుడూ తొలగించాలని చెప్పారు. హైదరాబాద్‌లో చేపడుతు న్న కొత్త పద్ధతులను వరంగల్‌లోనూ ప్రయోగించా లని సూచించారు. నాలాలపై అక్రమ నిర్మాణాలుంటే వెంటనే తొలగించాలన్నారు. నీలోఫర్ ఆస్పత్రి లాగా ఇక్కడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఆపరేషన్లు, వైద్యసేవలకు సంబంధించి 'నిమ్స్'లో ఎన్ఓసీలు ఇచ్చినట్టుగానే ఎంజిఎం ఆస్పత్రిలోనూ ఎన్ఓసీ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఎమర్జెన్సీ సమయంలో సర్జరీలు, వైద్య సేవలందిస్తున్న డాక్టర్లు, సిబ్బందికి తగిన పారితోషికం అందిస్తామన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. టెక్స్‌టైల్ పార్క్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయాలన్నారు.

### రాజకీయ ప్రేరేపిత బదిలీలుండవు..

సమర్థత ఆధారంగానే బదిలీలు ఉంటాయని.. రాజకీయ ప్రేరేపిత బదిలీలుండవని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎవరి పని వారు చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సారథ్యంలో త్వరలోనే మళ్లీ సమావేశం నిర్వహించు కొని వరంగల్ నగరాభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ప్రస్తుతం సమీక్షను ప్రాథమికంగానే నిర్వహించానని, 45 రోజులకు వచ్చి పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామన్నారు.

### సెప్టెంబర్ 9 నాటికి కాళోజీ కళాక్షేత్రం పూర్తి

హన్మకొండలో నిర్మిస్తున్న కాళోజీ కళా క్షేత్రాన్ని సెప్టెంబర్ 9వ తేదీ నాటికి పూర్తి చేయాలని సీఎం ఆదేశాలిచ్చారు. ఈ పనులకు సంబంధించి నిర్లక్ష్యంగా

మిగతా 7లో..



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
30-06-2024
2

## తెలంగాణ ఒక పాత తరం నాయకుడిని కోల్పోయింది

### డిఎస్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించిన

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాజ్య సభ మాజీ సభ్యుడు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపం తెలియజేసారు. ధర్మపురి శ్రీనివాస్ గొప్ప రాజకీయ అనుభవం కలిగిన పరిపక్వమైన నాయకులని, కష్ట సమయాల్లో కూడా మంచి నిర్ణయాలు తీసుకునే శక్తి సామర్థ్యం ఉన్న నేత అని, వారు వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి అంచలంచలుగా రాజకీయాల్లో ఎదిగారని, తనకు వారు అత్యంత ఆత్మీయమైన మిత్రులని దత్తాత్రేయ వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్నారు. తాను రైల్వే శాఖ సహాయ మంత్రిగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు విచ్చేసి నిజామాబాద్ అభివృద్ధి కోసం మంచి సలహాలు, సూచనలు అందించారని, అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కూడా సలహాలు ఇచ్చేవారని గుర్తు చేశారు. ఆయన మృతి దేశ రాజకీయాలకు, ప్రత్యేకించి తెలంగాణ రాజకీయాలకు తీరని లోటు అని, వారి మృతి వల్ల తెలంగాణ ఒక పాత తరం నాయకున్ని కోల్పోయిందని దత్తాత్రేయ పేర్కొన్నారు. ధర్మపురి శ్రీనివాస్ ఆత్మకు శాంతిని చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్టకాలంలో తట్టుకోవడానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రయ తెలిపారు.

## విధి నిర్వహణలో సమయపాలన పాటించిన పార్వతి అందరికీ స్ఫూర్తిదాయకం

### కరోనా సమయంలో బాధ్యతాయుతమైన విధులు

### నిర్వహింపజేసిన ఘనత పార్వతికే దక్కుతుంది

### పదవి విరమణ వేడుకల్లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

### సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న నర్సింగ్ సూపరింటెండెంట్ పార్వతి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ ప్రశంసించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిజామాబాద్ లో ఎం.ఎస్.వి.ఎల్. పార్వతి అసిస్టంట్ నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 3 పదవి విరమణ వేడుకలను నిర్వహించారు. పార్వతి పదవి విరమణ సందర్భంగా జిజిహెచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ.క్లిష్టమైన కరోనా సమయంలో జిజిహెచ్ నిజామాబాద్‌లో నర్సింగ్ సూపరింటెండెంట్‌గా ఆమె సారథ్యంలో నర్సింగ్ సిబ్బంది కరోనాకు బయపడకుండా ప్రోత్సాహం అందించి వారిచే బాధ్యతా యుతమైన విధులను నిర్వహింప చేసిన ఘనత పార్వతిదే అని తెలిపారు. నర్సింగ్ వృతిలో ఎన్నో సేవలు మరెన్నో విజయాలను అందించారని, ఎన్నో అవార్డులు రివార్డులు సాధించారని,సమయపాలన పాటిస్తూ,అధికారుల ఆదేశాలను సక్రమంగా నిర్వర్తించి నేటి యువ నర్సింగ్ ఆఫీసర్లకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు.ఇక వారి జీవిత భాగస్వామి అయిన సాయి ప్రసాద్ గురించి చెప్పాలంటే వారు చాలా సహనశీలి,ఉదారస్వభావులు, వృత్తిరీత్యా పత్రికా రంగం అయినా.ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న సతీమణి విధులకు ఏరోజు ఆటంకం కలిగించ లేదన్నారు. వారి పాలనలో జోక్యం చేసుకోలేదు అని తెలిపారు. ఇప్పటివరకు ఎంతో అన్యోన్యంగా కొనసాగిన వారి దాంపత్య జీవితం పదవి విరమణ తర్వాత వీరు మరింత అన్యోన్యంగా గడపాలని, ఆ భగవంతుడు వారిద్దరికీ ఆయు రారోగ్య ఐశ్వర్యాలను ,వారి జీవితం ఎంతో ప్రశాంతంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది ఎం. ఎస్. వి. ఎల్. పార్వతిని ఘనంగా సత్కరించి, సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్ మృతి పట్ల పోచారం ప్రగాఢ సంతాపం



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

సీనియర్ రాజకీయ నాయకులు,మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల మాజీ మంత్రి,మాజీ శాసనసభ సభాపతి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా డి.శ్రీనివాస్ పార్థీవ దేహానికి పూల మాలలు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## జాతీయ అవార్డు గ్రహీత లక్ష్మణ్ దాస్‌కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, సింగరేణి ఉద్యోగి బన్న లక్ష్మణ్ దాస్ కు శనివారం జిల్లాలోని సింగరేణి మందమర్రి ఏరియాలోని కాసీపేట 1 గని ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ, సామాజిక కార్యకర్తగా విద్యాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణ అంశాలపై కృషి చేసినందుకు బన్న లక్ష్మణ్ దాస్ సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును ప్రధానం చేసిందని తెలిపారు. సింగరేణి ఉద్యోగం చేస్తూనే గత 25 సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, పేద విద్యార్థులకు ఆర్థికంగా సహకారాన్ని అందించారని తెలిపారు. ఉచితంగా పుస్తకాలు పంపిణీ, మొక్కలు నాటడంతో పాటు అనేక సామాజిక అంశాలపై లక్ష్మణ్ దాస్ పనిచేయడం మొదటి నుండి అలవాటు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భూశంకరయ్య, ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, నాయకులు నాగేశ్వరరావు, రాజేందర్, లింగన్న, సురేష్, అశోక్, జాడి శంకర్ ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, నాయకులు మిట్ట సూర్యనారాయణ, వెంకటస్వామి, రాపర్తి శ్రీనివాస్, రవీందర్, బాపు, కన్నయ్య, టిబిజికెఎస్ ఏరియా కార్యదర్శి ఓడ్నాల రాజన్న, నాయకులు దూట శ్రీనివాస్, సోల్లంకి శ్రీనివాస్, బైరి శంకర్, బానోత్ తిరుపతి, తోకల రమేష్, దుర్గం శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకుడు కనుకుల తిరుపతి, ఏరియా ఉపాధ్యక్షుడు సుదర్శన్, కార్యదర్శి కృష్ణ, నాయకులు భువనచంద్ర, మైఖేల్, సత్యనారాయణ, లింగస్వామి, భానుబాబు, సిఐటియు నాయకులు శ్రీధర్, చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అదెపు రవీందర్, సభ్యులు అంకం రాజమల్లు, అన్ని విభాగాల ఉద్యోగులు, గని డిప్యూటీ మేనేజర్ నిఖిల్, అండర్ మేనేజర్లు వంశీకృష్ణ, వెంకటేష్, సుమన్, గని సంక్షేమ అధికారి మీర్జా, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## డి. శ్రీనివాస్ మరణం జిల్లాకు తీరని లోటు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

జిల్లా కాంగ్రెస్ నాయకులు పరమపదించిన డి. శ్రీనివాస్ మృతి జిల్లాకు తీరనిలోటని, ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత పదవులు అలంకరించి ప్రజా సేవకు ఎల్లప్పుడూ కృషి చేసిన వ్యక్తి ఈ రోజు అనుకోకుండా తనువు చాలించడం అనేది నిజామాబాద్ జిల్లా ఒక అనుభవిజ్ఞుడ్ని కోల్పోయిందని, డి. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని, కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతి తెలుపుతుందని నాయకులు తెలిపారు. మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ ఆలీ షబ్బీర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ధర్మపురి శ్రీనివాస్ భౌతిక కాయానికి

### నివాళులర్పించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో ధర్మపురి శ్రీనివాస్ భౌతికకాయం ఉంచారు. డి. శ్రీనివాస్ పార్థివ దేహానికి షబ్బీర్ అలీ సందర్శించి భౌతిక కాయం వద్ద పుష్ప గుచ్చము వుంచి నివాళులర్పించారు. డిఎస్ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన మరణం చాలా బాధకర మైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. మేమిద్దరం ఒకే జిల్లాకు చెందిన వారమని, అన్నదమ్ముల వలే ఉండేవాళ్ళమని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్ష పదవి రెండు పర్యాయాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కీలక భూమిక పోషించారని గుర్తు చేసుకున్నారు. ధర్మపురి శ్రీనివాస్ మృతి యావత్ రాజకీయ రంగానికే తీరనిలోటని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## ధర్మపురి శ్రీనివాస్‌కు నివాళులర్పించిన

### మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ కు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతో కలిసి నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షుడు మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని శనివారం హైదరాబాదులో వారి ఇంటికి వెళ్లి ఆయన పార్దివ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ లో ధర్మపురి శ్రీనివాస్ అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా ఎన్నో సేవలు అందించారని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడిగా ఉండి ప్రజలకు సేవలు అందించిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడిగా చేసిన ఆయన అనారోగ్యం కారణంగా తుది శ్వాస విడిచారని, ఆయన ఆత్మ శాంతి కోరాలని కోరారు.

## నూతన యంత్రాలతో అధికోత్పత్తి సాధించాలి

### ఏరియా జిఎం ఏ మనోహర్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి యాజమాన్యం ఏరియాకు 12 నూతన ఎస్డిఎల్ యంత్రాలను కేటాయించడం జరిగిందని నూతన ఎస్డిఎల్ యంత్రాలతో రక్షణతో కూడిన అధికోత్పత్తిని సాధించాలని సింగరేణి మందమర్రి ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు. ఏరియాలోని కాసీపేట 2 గనిలో నూతనంగా వచ్చిన రెండు ఎస్డిఎల్ యంత్రాలను శనివారం ఏరియా జిఎం ఏ మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాసీపేట 2 గనిలో రెండు కొత్త ఎస్డిఎల్ యంత్రాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఒక్కో ఎస్డిఎల్ యంత్రానికి 52 లక్ష రూపాయలు హెచ్చించి కొనుగోలు చేసి యాజమాన్యం ఏరియాకు 12 ఎస్డిఎల్ యంత్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఎనిమిది ఎస్డిఎల్ యంత్రాలు ఏరియాకు రాగా, ఇందులో నుండి రెండు ఎస్డిఎల్ యంత్రాలను కాసీపేట 2 గనికి కేటాయించమన్నారు. త్వరలోనే మిగతా నాలుగు ఎస్డిఎల్ యంత్రాలు ఏరియాకు రావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసీపేట గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, గనీ మేనేజర్ లక్ష్మీనారాయణ, ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, గ్రూప్ ఇంజనీర్ రాంప్రసాద్, ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభిప్రాయ సేకరణకై ప్రత్యేక మహాజన సభ నిర్వహణ






టైమ్స్ అఫ్ వార్త – మాక్లూర్.

మాక్లూర్ కేంద్రములోగల వ్యవసాయ సహకార సంఘం లో, రైతుబరోసా పతకం అమలుకై, సహకారసంఘ సభ్యుల, రైతుల అభిప్రాయ సేకరణకై, ప్రత్యేకమహాజనసభ ,29- 06-2024. శనివారం మద్యాహ్నం గం 12 :30 నిముషాలకు ప్రథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు బూరోళ్ల అశోక్, అధ్యక్షతనలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషద్ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు హాజరయ్యారు. ముందుగా మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ మంత్రి డి. శ్రీనివాస్ అకాల మరణం చెందడముతో ఆయన ఆత్మకు. శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. స్పెషల్ ఆఫీసర్,నోడల్ అధికారి అప్పారావు ఆధ్వరములో, రైతుబరోస అమలుపై, రైతుల అభిప్రాయాలు అడుగగా అక్కడికి చేరుకున్న రైతులు, ఎక్కువ మొత్తం లో దాదాపు 95 % రైతులు, ఖాతదారులు 5 ఎకరాల సాగుభూమికే రైతుబరోస కల్పించాలని మిగితా 5 % రైతులు, 10 ఎకరాల సాగుభూమికి రైతుభరోసా కల్పించే విధంగా అభిప్రాయాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వానికి తెలియజేయాలని తమ అభిప్రాయాలను స్పెషల్ ఆఫీసర్ అప్పారావు కు సభాముకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమములో సొసైటీ చైర్మెన్ బూరోళ్ల అశోక్ తోపాటు మాజి ఛైర్మెన్లు బాస్కర్ రావు,గోపు లక్ష్మి, దయాకర్ రావు డైరెక్టర్లు కాశినాథ్, జిట్ట చిన గంగాధర్ కల్లెడి గంగారాం ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాష్. వివిధ కాంగ్రెస్ నాయకులు రైతులు, సొసైటీ ఖాతాదారులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు మండల కన్వీనర్‌గా శీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె శనివారం సి ఐ టి యు మోతె మండల కన్వీనర్ గా మండల కేంద్రానికి చెందిన దోస పాటి శ్రీనివాస్ ను రాఘవపురం ఎక్స్ రోడ్డులోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దోసపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కు కృతజ్ఞతలు తెలియ జేశారు.తనతో పాటు మండల కమిటీ సభ్యులుగా చిట్యాల రవిచంద్ర ఒగ్గు సైదులు, సామ సంజీవరెడ్డి గంట లక్ష్మణ్ ఎన్.నాగరాజు కె.వీరారెడ్డ కె రవిలను ఎన్నుకున్నాట్లు తెలిపారు.

## శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి సంస్థల్లో సుమారు 30,35 సంవత్సరాలు సుదీర్ఘంగా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ శేష జీవితాన్ని సుఖంగా, సంతోషంగా, ఆనందంగా గడపాలని జిల్లాలోని సింగరేణి మందమర్రి ఏరియాలోని ఆర్కేపి ఓసిపి ప్రాజెక్ట్ అధికారి గోవిందరాజు, మేనేజర్ సుధీర్ లు ఆకాంక్షించారు. శనివారం మందమర్రి ఏరియాలోని ఆర్కేపి ఓసిపి పై పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులు అసిస్టెంట్ సూపరింటెండెంట్ మద్దూరి నర్సయ్య, ఈపి ఎలక్ట్రిషన్ గీట్ల రాజిరెడ్డి , ఎంవి డ్రైవర్ సూర్యనారాయణ, పంప్ ఆపరేటర్ అక్కల కిషన్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికుల దంపతులను శాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను, ప్రశంస పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఓసిపి ఐఎన్టియుసి పిట్ కార్యదర్శి చెప్పాల రమేష్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓసిపి అధికారులు మాట్లాడుతూ, ఉద్యోగులు రక్షణ,ఉత్పత్తిలో పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని, పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఓసిపి అధికారులు, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-06-24)fff_times of varha main (13-2).qxd 6/30/2024 7:54 AM Page 3



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
30-06-2024



# బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలి

**లేనిపక్షంలో డిజిపికి ఫిర్యాదు చెస్తాం - సబ్బని లత వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ గా వ్యవహరిస్తున్న దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని లేనిపక్షంలో డీజీపికి ఫిర్యాదు చేస్తామని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత డిమాండ్ చేశారు. ముప్పై ఏడు సంవత్సరాల ప్రజా ఉద్యమ జీవితాన్ని నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న సామాజిక విప్లవ కవి, రచయిత, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసును ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో జరిగిన నిరసనలో ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ ప్రాంతంలో నివాసం ఉండే లక్ష్మి అనే మహిళ తమ కుటుంబ సమస్య పరిష్కారం మాట్లాడాలని పిలిస్తే తాను బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ వెళ్లామని తెలిపారు. తాను పది నిమిషాలు ఆలస్యంగా వెల్లడం జరిగినదని ఈలోపు మూడవ టౌన్ ఎస్ఐ, వన్ సిఐ లు ముందుగా సివిల్ డ్రస్ లో వచ్చి తరువాత పోలీసు జీవులను తెచ్చి దండి వెంకట్ పట్ల, నా పట్ల, నా కొడుకు పట్ల సిఐ దుర్భాషలాడారని ఆరోపించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులను ప్రజల సమస్యల్లో ఉన్నప్పుడు పిలిస్తే అర్ధరాత్రి అయినా వెళ్లి వారికి అండగా ఉంటామని అప్పుడు వారు వారి వ్యక్తిగత జీవితం ఎలాంటిది, వారు ఎలాంటి వాళ్ళని పరిశీలించే అవకాశం ఉండదని వెల్లడించారు. ఒకవేళ ఆ మహిళా ప్రవర్తన సరిగా లేనట్లుగా ఉంటే ఆ విషయాన్ని తమకు పోలిసులు చెప్పాల్సిందే తప్ప ఆ మహిళా వ్యక్తిగత జీవితం సరిగా లేదు కాబట్టి ఆమెకు ఏదైనా సహాయం చేసే వాళ్ళు నేరస్తుల్లా పోలిసులు చూడడం అత్యంత శోచనీయమన్నారు. నేర చరిత్ర ఉన్నవారికి పౌర హక్కులు ఉండవా అని సబ్బని లత ప్రశ్నించారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ – బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యుడు అబ్బగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యే జీవించే బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్,జిల్లా నాయకులు జి. యాదయ్య, బిఎల్ టియు నగర అధ్యక్షుడు తిట్టె రాజు, కార్యదర్శి గంగా శంకర్, నగర నాయకులు మహాదేవ్, బహుజన మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, బహుజన శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఆశ బాయ్, నాయకులు జీజబాయి, రాజామణి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనేది అనివార్యమని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. ఏరియా డిప్యూటీ సూపరింటెండెంట్ సర్వే అధికారి పడాల నరసయ్య పదవీ విరమణ సందర్భంగా ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో నిర్వహించిన కార్య క్రమానికి ఆయన, ముఖ్య అతిథిగా హాజరై, నరసయ్యను ఏరియా జిఎం, ఇతర అధికారులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ, డిప్యూటీ సూపరింటెండెంట్ సర్వే అధికారి పడాల నరసయ్య సుదీర్ఘకాలంగా సింగరేణి సేవలు అందించి, నేడు పదవి విరమణ చేస్తున్నారని తెలిపారు. బదిలీ పిల్లర్ నుండి సర్వే అధికారిగా వరకు ఎదిగిన వీరిని ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, జిఎం కార్యాలయ సిబ్బంది, నరసయ్య బంధువులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అమరుడు శ్రీకాంత్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్రం కోసం అమరుడైన రాంటెంకి శ్రీకాంత్ జయంతి వేడుకలను పట్టణంలోని రామన్ కాలనీలో కల ఆయన స్వగృహంలో శనివారం తెలంగాణ నేతకాని మహార్ సంక్షేమ సంఘం, నేతకాని సమన్వయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంటెంకి శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం నరేష్ లు మాట్లాడుతూ, రాంటెంకి శ్రీకాంత్ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని ఆశించడం జరిగిందని, ఆయన ఆశయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేతకాని మహార్ సంక్షేమ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలాలి నరసయ్య, దాగం మల్లేష్, గోమాస రాజాం, జాడి బానయ్య, కామెర ప్రకాష్, గొల్ల రాజమల్లు, సోదారి తిరుపతి, రాంటెంకి వాసుదేవ్, కామెర శ్రీనివాస్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గోలేటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది

**నీట్ పరీక్ష నిర్వహించడం కేంద్రానికి చేతకాకపోతే రాష్ట్ర ప్రభుత్వాలె చూసుకుంటాయి...బండి రమేష్**

**ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో వందల మంది విద్యార్థులతో కూకట్పల్లిలో ర్యాలీ...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




విద్యార్థుల ప్రాణాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ధ్వజమెత్తారు నీట్ పరీక్ష నిర్వహించడం కేంద్రానికి చేతకాకపోతే ఆ పనిని రాష్ట్ర ప్రభుత్వాలె నిర్వహిస్తాయని ఆయన పేర్కొన్నారు పెద్ద వ్యవస్థ ఉన్నా నీట్ ప్రవేశ పరీక్షలు సరిగా నిర్వహించలేకపోవటం కేంద్ర ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంపై దేశవ్యాప్తంగా ఆందోళన లు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాటిని రద్దుచేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది ఈ మేరకు శనివారం యూత్ కాంగ్రెస్ నాయకుడు సునీల్ కుమార్ యాదవ్,న్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో వందల మంది విద్యార్థులతో కూకట్పల్లిలో ర్యాలీ, ఆందోళన నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన రమేష్ మాట్లాడుతూ రాత్రి పగలు కష్టపడి చదివిన విద్యార్థులకు రాసిన పరీక్షను మళ్లీ రాయడం అంటే పెద్ద తలనొప్పి వ్యవహారమని అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ అవడంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పరీక్షలు నిర్వహించడం చేతకాకపోతే ఆ బాధ్యతను రాష్ట్రాలకు ఇవ్వాలని ఆయన సూచించారు కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కృష్ణ రాజ్ పుత్, సచిన్ ,రాహుల్ సింగ్, సుశీల్, యశ్వంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు, వైన్ షాపులు, బార్లు కల్లు గోదాములు తదితర అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లాలోని బెల్లంపల్లి అబ్కారీ సిఐ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి అబ్కారీ పోలీస్ స్టేషన్ పరిధిలో అనేకచోట్ల విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకుని, ఎక్కువ రేట్లకు మద్యాన్ని విక్రయిస్తున్నారని పల్లెల్లో, పట్టణాలలో, వాడవాడలా రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. వైన్ షాప్ నిర్వాహకులే బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ వారికి అధిక మొత్తంలో మద్యాన్ని విక్రయిస్తున్నారన్నారు. అదేవిధంగా విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ కల్లు గోదాములు తెరచి, కల్లు అమ్ముతున్నారని, చెట్టు నుండి వచ్చిన కల్లు కాకుండా కృత్రిమంగా తయారుచేసిన కల్లు అమ్ముతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. వైన్ షాపులు, బార్లు సమయపాలన పాటించకుండా నిర్వహిస్తున్నారని, కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్నారని, ఎక్కువ మోతాదులో స్పిరిట్ కలిపి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. నీళ్ల బాటిల్ లు,కూల్ డ్రింకులు, గ్లాసులను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలను నిర్వహిస్తూ, ప్రజలకు ఆర్థికంగా,శారీరకంగా హాని కలిగిస్తున్న అక్రమ మద్యం విక్రయదారులపై చర్యలు తీసుకొని,వాటిని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, నాయకులు నరసయ్య పాల్గొన్నారు..

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి తుకారాం రాథోడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి తుకారాం రాథోడ్ సూచించారు. శనివారం బోధన్ పట్టణంలోని విజయ సాయి పాఠశాలలో డెంగ్యూ, మలేరియా,చికెన్ గునియా వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు చేపట్టిన అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి పలు జాగ్రత్తలు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల ద్వారా వచ్చే వ్యాధులు, వాటి నివారణ గురించి తెలిపారు. పరిసర ప్రాంతాలలో నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పట్టణంలోని పలు కాలానీలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యారోగ్య శాఖాధికారిణి విద్య, జావీద్ హాఫీబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్, చక్రవర్తి, ఆరోగ్య సిబ్బంది నిర్మల పాల్గొన్నారు.

# నెమ్లి గ్రామంలో జరుగుతున్న పొలం గొడవ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం లోని నస్రుల్లాబాద్ మండల పరిధిలోని నెమ్లి గ్రామంలో గత మూడు నాలుగు రోజుల క్రితం నుంచి నెమ్లి గ్రామంలో జరిగిన గొడవల గురించి అక్కడక్కడ దానికి రాజకీయ రంగు పోస్తున్నారు. కొందరు నాయకులు మరి అది రాజకీయానికి దానికి ఎలాంటి సంబంధం లేదు. అది గత మూడు నాలుగు సంవత్సరాల నుండి భూ వివాదము. గ్రామంలో భూమి వద్ద గొడవలు జరుగుతున్నాయి. అది నెమ్లి గ్రామస్తులకు అందరికీ తెలుసు. మండల ప్రజలందరికీ తెలుసు. జరిగిన గొడవని రాజకీయ రంగు పూసి, కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని చెప్పడం సిగ్గుచేటు. ఎందుకంటే స్థానిక ప్రజలకు తెలుసు ఇది రాజకీయానికి ఎలాంటి సంబంధం లేదని ,మా పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకుడు గత 30 నుండి 40 సంవత్సరాలు వరకు ఎమ్మెల్యే పదవులు, మంత్రి పదవులు, స్పీకర్ పదవి చేపట్టిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎక్కడ కూడా గొడవల గాని, కక్షలగాన్ని ప్రోత్సహించలేదు. అది బాన్సువాడ నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసు. అలాగే రాష్ట్ర ప్రజలందరికీ కూడా పోచారం శ్రీనివాస్ రెడ్డి గురించి అందరికీ తెలుసని ఆయన అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలి అన్న తపన తప్ప, గొడవలకు ఇలాంటి తావివ్వడు. కాబట్టి ఆ నాయకుడు ఈరోజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన ఇంటికి వచ్చి పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆహ్వానించిన నుండి నియోజకవర్గంలోని అందరూ తట్టుకోలేక ఏ విధంగా అయితే ముందుకు వెళ్తున్నారు వారిపై బురదజల్లే ప్రయత్నం చేయడం కరెక్టు కాదు .పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకుడు బాన్సువాడ అభివృద్ధి కొరకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మీరు, మేము, అందరం కలిసికట్టుగా పని చేసుకుందాం. లేనిపోని గొడవలు తీసుకొచ్చి పార్టీకి రంగు పూయడం ఎంతవరకు సమన్వయమని దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఒకవేళ ప్రజల మంచి కొరకైతే ప్రజల అభివృద్ధి కొరకు నియోజకవర్గ అభివృద్ధి కొరకు గ్రామాల అభివృద్ధి కొరకు మేము మీయంబడ ,మీరు మా వెంబడ , అందరం కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ వేదిక నుండి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెర్క శ్రీనివాస్, కృషి కోసం ఎంపీపీ పాల్త్య విఠల్, మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్, జిల్లా కోఆప్షన్ సభ్యుడుఅబ్దుల్ మజీద్, పెద్ద కప్పు సాయిలు యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# మాజీ పీసీసీ అధ్యక్షుడు డిఎస్ కన్నుమూత

**నేడు బైపాస్ రోడ్ లోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో**

**అధికారులు అంచనాలతో అంత్యక్రియలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్

జిల్లా ప్రతినిధి



గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఏపిసిసి అధ్యక్షుడు, మాజీమంత్రి డి. శ్రీనివాస్ శనివారం తెల్లవారు జామున కన్ను మూశారు. ఆయన పార్థివ దేహాన్ని ఉదయం 9గంటలకు ఆస్పత్రి నుంచి బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీలోని ఆయన స్వగృహానికి తరలించి, మధ్యాహ్నం 2గంటల వరకు ప్రజల సందర్శనార్థం ఉంచారు. అయితే పార్లమెంట్ సమావేశాల కోసం ఢిల్లీలో ఉన్న డిఎస్ కుమారుడు, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి మధ్యా హ్నానికల్లా హైద రాబాద్ చేరుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 2గంటలకు డిఎస్ మృత దేహాన్ని ప్రజలు, అభి మానుల సందర్శనార్థం నిజామాబాద్ కు తరలించేందుకు ఏర్పాటు చేశారు. ఆదివారం మధ్యాహ్నం డిఎస్ స్వంత నియోజకవర్గం లోని హైదరాబాదుకు వెళ్లే బైపాస్ రోడ్డులో గల ఆయన వ్యవసాయ క్షేత్రంలో అధికారులతో ఆయన

# మెదక్ లో చైర్మన్..వర్సెస్ వైస్ చైర్మన్..



టైమ్స్ ఆఫ్ వార్తా మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ మున్సిపల్ సమావేశం చైర్మన్ చంద్ర పాల్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఒకటో వార్డుల్లో ఆర్ అండ్ బీ రోడ్డు వద్ద మట్టి లేక వార్డు వాసులు ప్రమాదాల బారిన పడుతున్నారని, వెంటనే సమస్య పరిష్కరించాలని కౌన్సిలర్ కిషోర్ అన్నారు. ఆ సమస్య పై ఫిర్యాదు చేయాలని చైర్మన్ చంద్రపల్ సూచించారు. దీనితో ఆగ్రహించిన వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ చైర్మన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ లు వార్డుల్లో సమస్యలు ఉంటే ఫిర్యాదు చేస్తేనే చెబుతారా అని ప్రశ్నించారు.వార్డుల్లో సమస్యలు చెబితే.. సభ్యులు వచ్చి వినతి పత్రం ఇస్తేనే పనులు చేస్తారా.. అంతా ఆమ్యామ్యలు ఇస్తేనే బల్దియా లో పనులు చేస్తున్నారని వైస్ చైర్మన్, చైర్మన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆమ్యామ్యాలు ఇచ్చిన వారికే సంతకాలు పెడుతున్నారని ఆరోపించారు. తప్పుడు ఆరోపణలు చేయవద్దని చైర్మన్ అన్నారు. సమావేశం లో వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని తెలిపారు. మెదక్ లో మున్సిపల్ చెత్త ఆటో చెడిపోతే తొమ్మిది నెలల పాటు రిపేర్ ఎందుకు చేయలేదని, ప్రైవేట్ వాహనానికి డబ్బులు చెల్లించడం ఏమిటని నిలదీశారు. ఆటో స్ప్రే పార్ట్స్ ప్రత్యేకంగా తయారు చేసి తెచ్చారా అన్నారు. మున్సిపల్ నిర్లక్ష్యం వల్ల ప్రైవేట్ కు అద్దె చెల్లించడం తో మళ్ళీ రిపేర్ కు రెండు లక్షల వరకు అయ్యిందని అన్నారు. ప్రత్యేక శానిటేషన్ పేరుతో 50 మంది లేబర్ ను పెట్టినట్టు ప్రియంబుల్ లో పెట్టారు. ఆ కూలీల వివరాలు, పేర్లు, ఇచ్చిన ఇండెన్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.దీంతో ఇద్దరి మధ్య కొద్ది సేపు వాగ్వివాదం జరిగింది. దీంతో ఆగ్రహించిన వైస్ చైర్మన్ కిందకు దిగి వచ్చి కౌన్సిలర్ తో కలిసి కూర్చున్నారు. సభ్యులంతా లేబర్ వివరాలు చెప్పాలని కోరిన సమావేశంలో మాత్రం పెట్టలేదు. హరితహారం లో పెట్టిన మొక్కల రక్షణ కోసం ఏర్పాటు చేసిన సిబ్బంది వార్డుల్లో పర్యటించడం లేదని బీమరి కిషోర్ అన్నారు. టి యు ఎఫ్ ఐ డి నిధులు కొన్ని వార్డులకే ఎలా పడతారని ప్రశ్నించారు. అవసరం ఉన్న కొన్ని వార్డులకే పెట్టమని కమిషనర్ తెలిపారు. అన్ని వార్డులకు ప్రాధాన్యత ఇస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కమిషనర్ జానకి రామ్ సాగర్, కౌన్సిలర్ లు, అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
30-06-2024


## కల్పతరువు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి నిజామాబాద్ జిల్లాలో పుస్తకాలు బ్యాగుల వితరణ



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ఎక్లాస్పుర్,రాంపూర్ గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో , కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం సిరి సముందర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో కూడా దాతల సహకారంతో హైద్రాబాద్ కు చెందిన కల్పతరువు ఫౌండేషన్ ఫౌండర్ అయినటువంటి డాక్టర్ భానుశిరీష శేషు కుమార్ గారి దంపతులు సుమారు 60 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులతో పాటు 22 మందికి పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ఒకరికి సహాయం చేయాలనీ(హెల్ప్ వన్ పర్సన్ ఎవరీ డే), వాళ్ళకు జీవితంలో ఉపయోగపడేటువంటి విషయాలను ,తల్లిదండ్రులకు ప్రకృతిని కాపాడాలనే ఉద్దేశ్యంతో వంటశాలలో ఉపయోగించే కూరగాయల వేస్టేజ్ తో వచ్చే (బయోఎంజ్రిమ్)తయారీ విధానం గురించి వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్. భాను శిరీష గారుతో పాటు ఆమె స్నేహితులైన జూనియర్ లెక్చరర్ పొమ్మెడి లక్ష్మణ్ , ఏకం యోగ వెల్నెస్ ఫౌండర్ ప్రదీప్ కుమార్,యోగ ట్రైనర్ సాయి లను శాల్వలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎక్లస్పుర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్,ఉపాధ్యాయులు రాజు , సిరి సముద్రం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు విమల, రాంపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి





### బోధన్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయిశివ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



విద్యార్థి దశ నుండే ప్రతీ ఒక్కరూ న్యాయ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,న్యాయ చట్టాలపై అవగాహన కల్గినప్పుడే న్యాయపరంగా పోరాడేందుకు శక్తి వస్తుందని బోధన్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయి శివ సూచించారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో బోధన్ "మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ" ఆధ్వర్యంలో కొత్త న్యాయ చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయి శివ ముఖ్య అతిథిగా విచ్చేసి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాట్సాప్, సోషల్ మీడియాలో అసభ్యకరంగా వేధించే విధంగా, అవమాన పరిచేలా మెసేజ్ లు పంపే వ్యక్తుల పట్ల విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అలాంటి వ్యక్తులకు సంబంధించి విషయాలను తల్లిదండ్రులకు, పాఠశాల టీచర్లకు, ప్రిన్సిపాల్ కు, పోలీసులకు వెంటనే తెలియజేయాలని ఆయన సూచించారు. సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. కొత్త చట్టాలు జూలై 1నుండి అమ ల్లోకి రానున్నాయని,ఈ చట్టాలు కఠినంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఒక వ్యక్తి తప్పు చేస్తున్నప్పుడు ఖండించాలి లేదా ఆ వ్యక్తి తప్పులను ప్రిన్సిపల్ కు, టీచర్లకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇతరులు తప్పు చేస్తున్నప్పుడు అడ్డుచెప్పకుండా స్థబ్దుగా ఉండడమనేది మనం కూడా అంత కంటే పెద్దతప్పు చేసినవారమ వుతామని ఆయన అన్నారు. దొంగతనాలు గాని, హత్యలు, అత్యాచారాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు వాటిని చూసి పాఠశాల ప్రిన్సిపల్, టీచర్లకు,పోలీసులకు తెలియజేయాలని దీనిద్వారా నేరాలు అరికట్టిన వారమవుతామని అన్నారు. ఎదుటి వ్యక్తులు మన పట్ల అవమానకరంగా మాట్లాడుతూ... అసత్య ఆరోపణలు చేసినప్పుడు దాని నిరూపించుకునే విధంగా ప్రతి ఒక్క విద్యార్థిని సిద్ధంగా ఉండాలని, బాలికల పట్ల గానీ అమ్మాయిల పట్ల గానీ దుశ్చర్యలకు, అఘాయిత్యాలకు పాల్పడినట్లయితే నిందితులపై ఫోక్సో చట్టం కింద చర్యలు తీసుకోబడతాయని, నిందితులకు జైలు శిక్ష, జరిమానాలు విధించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఫోక్సో చట్టాలపై అవగాహన లేకపోతే గూగుల్ ద్వారా చట్టాలను తెలుసుకోవచ్చని న్యాయ మూర్తి సాయిశివ సూచించారు.గృహ హింసకు గురవుతున్న మహిళలకూ చట్టాలు ఉన్నాయని వారికి న్యాయ చట్టాల ద్వారా న్యాయం జరుగుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినులు మనోధైర్యం తో ముందుకు సాగాలని పేర్కొన్నారు. లక్ష్యం ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగాన్ని చదవాలని సూచించారు.విద్యార్థులు సామాజిక బాధ్యతను తెలుసుకోవాలని అన్నారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసిని రెడ్డి న్యాయమూర్తి సాయిశివను శాలువతో సన్మానించి బొకే ను అందజేశారు. అలాగే బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ను, బోధన్ రూరల్ సిఐ. నరేష్ ను, ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డిలను శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్,రూరల్ సీఐ నరేష్,బోధన్ కోర్టు లీగల్ ఎయిర్ అడ్వకేట్ ఎండి.మాజీద్ హుస్సేన్, ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసిని రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ డివిజన్ లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి



### అధికారుల కు ఆదేశాలు నియోజకవర్గం అభివృద్ధి కి మంత్రులతో మాట్లాడి నిధులు తీసుకు వస్తా...ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, జి.హెచ్.యం.సి డిప్యూటీ కమిషనర్ రమేష్ అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాలనీ బస్తీ వాసులు ఇచ్చిన ఫిర్యాదులపై ఎమ్మెల్యే స్పందించారు, మంత్రులతో మాట్లాడి నియోజకవర్గం అభివృద్ధి కి నిధులు తీసుకుని వస్తా, పెండింగ్ ఉన్నటువంటి రోడ్, డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కె.పి.హెచ్.బి కాలనీ లోని ఫేస్ 1 ఫేస్ 2 పార్క్ ల పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, ప్రగతి నగర్ రిటర్నింగ్ నాలా పనులు కూడా పూర్తి చేయాలని.. బాలాజీనగర్, వివేక్ నగర్, ఆంజనేయనగర్, కైత్లాపూర్, కె.పి.హెచ్.బి కాలనీ లలో స్థానికంగా నివసిస్తున్న ప్రజలు భూగర్భ డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని.దీనివలన దోమలు ప్రబలి ప్రజలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. వర్షాకాలం దృష్ట్యా నాలా పనులను, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, శానిటేషన్, ఫాగింగ్ పనులు పై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. స్థానికులు పలు అసోసియేషన్ వారు ఇచ్చిన పిర్యాదులపై తక్షణమే స్పందించి, పనులు వేగవంతము చేయాలని అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి , జి.హెచ్.యం.సి అన్ని విభాగాల అధికారులు, జలమండలి అధికారులు, అసోసియేషన్స్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...


## వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఏ ఎన్ హాల్లో బాన్సువాడ మండల మాజీ ఎంపీపీ ఏజాజ్ మేన కోడలు వివాహనికి హాజరై నూతన వధువు, వరుడు ఇబాద్ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ వివాహనికి బాన్సువాడ పట్టణనాయకులు,ప్రజాప్రతినిధులు భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

## మండల స్థాయి అధికారులను సన్మానించిన బాన్సువాడ ఎంపిపి దొడ్ల నీరజా వెంకట్ రాంరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ మండలం పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులకు శనివారం నాడు బాన్సువాడ మండల పరిషత్ కార్యాలయంలో బాన్సువాడ ఎంపిపి దొడ్ల నీరజా వెంకట్ రాంరెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారినీ శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూనేను పదవి బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఈరోజు వరకు నా విధినిర్వహణలో భాగంగా సహకరించి బాన్సువాడ మండలం పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు న ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మీ అందరి సహాయ సహకారాలతో, మనందరి సమిష్టి కృషితో బాన్సువాడ మండలం పరిధిలో వివిధ విభాగాలలో అత్యధికంగా 23 ఉత్తమ జాతీయ అవార్డులు రావడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండలం ఎంపిడిఓ బషీరుద్దీన్ గ, ఎంపిఓ సత్యనారాయణ రెడ్డి , స్థానిక ఎంపీటీసీలు, మండలం పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, మండలం పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, మండల కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ కార్యాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## తొలి రోజు 1100 మంది భక్తులకు హిమలింగ దర్శనం

శనివారం మొదలైన అమర్‌నాథ్ యాత్రలో తొలి రోజు ఆదివారం 1100 మందికి పైగా భక్తులు అమర్‌నాథ్ గుహాలయం లోపల దర్శనం చేసుకున్నారు. ఆదివారం ఉదయం సుమారు 11 గంటలకు 1100 మందికి పైగా భక్తులు గుహాలయం లోపల దర్శనం చేసుకున్నారని అధికారులు వెల్లడించారు. కాశ్మీర్ హిమాలయాల్లో సముద్ర మట్టానికి 3888 మీటర్ల ఎగువన ఉన్న గుహాలయం దిశగా ఉదయం బల్తాల్, నున్వాన్ (పహల్‌గామ్) బేస్ క్యాంప్‌ల నుంచి యాత్రికుల బృందానికి సంబంధిత జిల్లా అభివృద్ధి కమిషనర్లు, ఇతర జిల్లా స్థాయి సీనియర్ అధికారులు వీడ్కోలు పలికారు. బల్తాల్, పహల్‌గామ్ నుంచి రెండు గుహాలయం మార్గాల్లో గట్టి భద్రత ఏర్పాట్లు చేయడమే కాకుండా అదనంగా వైద్య సహాయం, ఆహార సరఫరాలు, విశ్రాంతి ప్రదేశాలు సమకూర్చారు.

## ఘనంగా జాతీయ గణాంక దినోత్సవం

### గణాంకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్







ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలో జరిగిన కార్యక్రమము లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొని పూలమాల గావించారు. ఈ జాతీయ గణాంక దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ప్రసంగిస్తూ గణాంకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని . జి ఎస్ డి పి ని కూడా మండల, డివిజనల్ స్తాయులో అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా చేయాలని. ఈ సందర్భంగా మండల ప్లానింగ్ అధికారులను ఉద్దేశించి చెప్పారు.తర్వాత ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో ముఖ్య ప్రణాళిక అధికారి బి. మాన్య నాయక్ ప్రసంగిస్తూ మండల ప్లానింగ్ అధికారులు, డివిజనల్ లెవెల్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఒక క్రమ పద్ధతిలో పనిచేసి గణాంకాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా పనిచేయాలని నివేదికలు నిర్దేశిత గడువు లోపల సమర్పించే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గణాంక అధికారి మాకం బద్రీనాథ్, ఉపగణాంకాధికారి సి హెచ్ సురేష్ సహాయ గణాంకాధికారి జి. సురేష్ మండల ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బాన్సువాడ తహసిల్దార్ కు బిసి విద్యార్థి సంఘం నాయకుల లిఖితపూర్వక ఫిర్యాదు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రైవేట్ పాఠశాలలో అధిక ధరలకు పాఠ్య పుస్తకాలువిక్రయిస్తున్నారని బీసీ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు ఆర్. విజయ్ కుమార్ అధ్వర్యంలో తహశీల్దార్ వరప్రసాద్ కి శనివారం వినతి పత్రం అందజేయడం జరిగింది. బాన్సువాడ డివిజన్ పరిదిలో గల పలు పాఠశాల లో అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం లను విక్రయిస్తు డబ్బులు దండుకుంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకి ప్రైవేట్ చదువులపై కర్చులు అధిక బారంగ మారాయి. ఇప్పటికీ అయిన పై అధికారులు పాఠశాలల పై తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తిస్కోవాలని బీసీ విద్యార్థి సంఘం తరుపున తహశీల్దార్‌కి కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిసి విద్యార్థి సంఘం మండల అధ్యక్షడు రాఘవా,నాయకులు కృష్ణ చరణ్,పాండు,బాలకృష్ణ, పాల్గొన్నారు.

## పన్నుల వాసులు కోసం స్పెషల్ డ్రైవ్



టైమ్స్ ఆఫ్ వార్త- బిక్కనూర్

ఇంటి , నల్ల పన్నుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు బి క్కనూర్ సచివాలయ కార్యనిర్వాహక అధికారి మహేష్ గౌడ్ తెలిపారు. పట్టణంలో పేరుకుపోయిన బకాయిలు ప్రతి ఒక్కరు సకాలంలో చెల్లించాలని కోరారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం నల్ల కనెక్షన్ తొలగిస్తామన్నారు. బకాయిలు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

TIMES OF VARTHA (30-06-24)fff_times of varha main (13-2).qxd 6/30/2024 7:54 AM Page 5





# డి. శ్రీనివాస మృతికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన మాజీ మంత్రి, మాజీ శాసనసభ సభాపతి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .డి శ్రీనివాస్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పోచారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణం లో పారిశుద్ధ్య పనులను శనివారం ఉదయం పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలకుండా పట్టణ ప్రజలందరూ చెత్తను డ్రైనేజీ లో పడవేయద్దని సూచించారు. దానివల్ల డ్రైనేజి లో చెత్త చెదారం కూరుకుపోయి దోమలు,ఈగలు పుట్టుకొచ్చి రోగాలు వచ్చే ప్రమాదం ఉంటుందని ,అటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, దోమల పౌడర్ రెండు కలిపి పట్టణంలో డ్రైనేజి లలో చల్లిపించడంజరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్ల ఉదయ్ కుమార్ గుప్తా, మున్సిపల్ శానిటేషన్సిబ్బంది,హనుమాండ్లు,సతీష్ మున్సిపల్ కార్మికులు, పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం కు చెందిన జి.బుజ్జయ్య,ఎస్.సంగీత,సబిహా సిద్ధికి,మొదలగు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు టీచింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా ప్రమోషన్ పై వచ్చిన స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రచ్చ శివకాంత్ ను పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీచర్స్ ని శాలువాతో సన్మానించి బహుమతులు అందించి విద్యార్థులు పాఠశాల సిబ్బంది తమ ఆత్మీయతను పంచుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో హెచ్ఎం నాంపల్లి మల్లేశం మాట్లాడుతూ బదిలీ అనేది సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం చేయడం సంతోషాన్నిచ్చిందని ఎక్కడ పనిచేసిన విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎం రాజేందర్,పిఅర్టియు జనరల్ సెక్రెటరీ మారుతి,టీచర్స్ షాహిన్ బేగం,షాహిన్ ఫాతిమా, బూతుల్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల విద్యాధికారికి విద్యార్థి సంఘం నాయకుల ఫిర్యాదు

**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ బీసీ మహాత్మా జ్యోతి బాపూలే బాయ్స్ పాఠశాలలోని పాఠ్యపుస్తాకాలు,నోట్ బుక్స్ పాత ఇనుపా సమన్ లో శనివారం మీర్జాపూర్, విరాపూర్, గ్రామాలలో లో ప్రత్యక్షం అయ్యాయి. పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లు అక్రమంగా తరలించి అవినీతికి పాల్పడుతున్న బీసీ మహాత్మా జ్యోతి బాపూలే బాయ్స్ హాస్టల్ ప్రిన్సిపాల్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి ,టిఎస్పి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ మావురం శ్రీకాంత్ బీర్కూ మండల విద్యాధికారి సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. లేనియెడల తమ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి, టిఎస్పి, ప్రతినిధులు, పాల్గొన్నారు.

# పంది వెంకులు పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



మండల పరిధిలోని,పెద్దబీరవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకులు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు పంది వెంకులు మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో టి పి సి సి మెంబర్ పైడిపల్లి కిషోర్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, దేగల వేలాద్రి,గ్రామ కాంగ్రెస్,పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**నవీన్ మిట్టల్ సి.సి.ఎల్.ఏ**

**జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్**

**టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**



జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను రానున్న 10 రోజులలో పరిష్కరించాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్,జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు.జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. నవీన్ మిట్టల్,చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. జిల్లా కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో కొంత నెమ్మదించిన ప్రక్రియ ను వేగవంతం చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పెండింగ్ దరఖాస్తులను 10 రోజుల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు.జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ , రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్ , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటు కు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని అన్నారు.

ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు తో పాల్గొన్నారు.వీడియోకాన్ఫెరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్ర స్థాయి విచారణ, రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్ , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి ,తూప్రాన్ ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి , నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వా లక్ష్యం.. రైతు సంక్షేమం

**మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**



**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని, రైతులకు పంద్రాగస్టు లోపే రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు.శనివారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్ర నూతన భవనాన్ని మెదక్ ఎమ్మెల్యే రోహిత్, డిసిసి ఉమ్మడి జిల్లా చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి తో కలిసి భవనాన్ని ప్రారంభించారు. ఇంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో, అభివృద్ధి పనుల విషయమై, అధికారులు, ప్రజాప్రతినిధులతో ,సమీక్ష సమావేశం నిర్వహించారు. కాగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందించారు. వచ్చే నెల నాలుగో తేదీ ఎంపీటీసీలు జడ్పీటీసీల కాలపరిమితి ముగియనుండడంతో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి దంపతులకు, ఎంపీటీసీలకు ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల కాలంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గ్రామాలలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలో భాగంగా రైతులకు మళ్లీ వ్యవసాయం పండుగ కావాలనేదే సీఎం లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ శాఖ సంచాలకులు విజయనిర్మల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ అంజిరెడ్డి, వైస్ చైర్మన్ మేడి నగేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీమన్ రెడ్డి, రాజి రెడ్డి, మన్యం మైనంపల్లి రంగారావు, యాదవ రావు, పూలపల్లి యాదగిరి యాదవ్, ఎంపీడీవో దామోదర్, తాసిల్దార్ మన్నన్, ఇన్చార్జి ఎంఈఓ బుచ్చయ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు

# నిత్యం కార్మికులతోనే ఉంటా కార్మికుల అన్యాయం జరిగితే సహించేది లేదు



**డ్రైవర్స్ కి న్యాయం చేసిన -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

కోకా పేట్ గండిపేట్ "ఆర్ఎంఎక్స్ బిల్డ్ టెక్ రెడీ మిక్స్"కంపెనీ లో డ్రైవర్స్ గా సియాజ్ ఉద్దీన్, ఫైజం ఆన్సరీ, అనే ఇద్దరూ డ్రైవర్స్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది...కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్స్ ఇద్దరికీ కి రెడీమిక్స్ కంపెనీ ఓనర్ ఏప్రిల్, మే రెండు నెలల వేతనం ఇవ్వక ఇబ్బంది పెట్టారు దీంతో డ్యూటీ మానేయడం జరిగింది...రెడీమిక్స్ ఓనర్స్ డ్రైవర్స్ ఇద్దరికీ రావాల్సిన రెండు నెలల వేతనం, ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్స్ ఇద్దరి ని బెదిరించి పంపించేవాడు వాళ్లకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్స్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్ దగ్గరికి వెళ్లి డ్రైవర్స్ ఇద్దరికీ రావలసిన ఏప్రిల్, మే, వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్స్ ఇద్దరికీ ఇప్పించడం జరిగింది... డ్రైవర్స్ మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు....

# వర్షాలు కోసం షిరిడి ఆలయంలో ప్రత్యేక పూజలు



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

గత నెల రోజులుగా రైతులు వర్షాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారని. వర్షాలు సమృద్ధిగా కురిసిరైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని. మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు. మండలంలోని రామేశ్వర పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల నర్సారెడ్డి కుటుంబ సభ్యులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షిరిడి సాయిబాబా కరుణ కటాక్షంతో వర్షాలు సమృద్ధిగా కురవాలని మొక్కుకున్నట్లు ఆయన చెప్పారు.

# డిఎస్ నాకు రాజకీయ గురువు, మెంటర్‌గా ప్రోత్సహించారు


**తుది శ్వాస వరకు కాంగ్రెస్ తోనే ఉంటాను..**

**చనిపోయాక కాంగ్రెస్ జెండానే ఉండాలి..**

**డిఎస్ తనతో పంచుకున్న సందర్భాలను గుర్తుచేసిన**

**మధు గౌడ్ యాష్కి**

**మధును దిగ్భ్రాంతికి గురి చేసిన డిఎస్ మరణం**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యుడు మధుయాష్కి గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బంజారాహిల్స్ లోని డి. శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించిన ఆయన పుష్పగుచ్ఛంతో నివాళులర్పించారు. అదేవిధంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి. శ్రీనివాస్ తనకు రాజకీయ గురువు అని మెంటర్గా తనను రాజకీయంగా ఎంతో ప్రోత్సహించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షునిగా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి డిఎస్ ఎంతో శ్రమించారన్నారు. అధిష్టానానికి, ప్రత్యేకంగా సోనియా గాంధీకి అత్యంత సన్నిహితునిగా ఉండేవారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటులోనూ ఆయన కీలకపాత్ర పోషించాలని తెలిపారు. అనివార్య కారణాలతో ఇతర పార్టీలోకి వెళ్లి వచ్చినప్పటికీ తన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ జెండా తోనే ఉంటానని, చనిపోయాక తనపై కాంగ్రెస్ జెండానే ఉండాలని డి. శ్రీనివాస్ తరచు చెప్పేవారని మధుయాష్కి తన అనుభవాన్ని ఆవేదనతో గుర్తు చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 30-06-2024


# వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:
వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యకు విజ్ఞప్తి చేశారు. సరూర్నగర్ లోని హయత్ నగర్ శ్రీ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య అధ్యక్షతన హయత్ నగర్ సర్కిల్ కు సంబంధించిన ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వాటర్ స్నాగ్నేట్ ఆయన ప్రాంతాలను క్లియర్ చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. వర్షాకాలంలో డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ మూతలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయకుండా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, కొన్ని కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని, మరికొన్ని ప్రాంతాల్లో అసలు వీధి దీపాలే లేవని సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేలా శానిటేషన్ అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. వర్షం పడి గుంతల్లో నీరు నిలువ ఉండి ఈగలు దోమలకు ఆవాసం ఏర్పడుతుందని తద్వారా అంటూ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని, వీటిపై ఎంటమాలజీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా లోతట్టు ప్రాంతాల వద్ద జరుగుతున్న స్టార్ మా వాటర్ ట్రైన్ పనులు వేగవంతం చేయాలని, నగర శివారు ప్రాంతాలైన హయత్ నగర్ మన్సూరాబాద్ డివిజన్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,చెట్ల కొమ్మలను తొలగించడానికి రెండు ట్రిప్పులు వాహనాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్, ముద్దు లచ్చిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన కళాశాల సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్
మండల కేంద్రం లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల కు కాంపౌండ్ వాల్ లేకపోవడం, తరగతి గదులలో నేల కుంగి పోవడం వంటి సమస్యల వల్ల విద్యార్థులు, సిబ్బంది ఎదుర్కొనే సమస్యలను ఖమ్మం, నల్గొండ ,వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి దృష్టికి కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు తీసుకెళ్లడం జరిగింది. వారు ఆన్ లైన్ ద్వారా నర్సిరెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఇందుకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సత్వరమే సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరలో నిధులను విడుదల చేస్తామని ఆయన ఆన్ లైన్ ద్వారా స్పందించినారు. వారికి కళాశాల తరఫున ప్రిన్సిపల్ నళిని శ్రీ , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

## బ్యాంకు ఉద్యోగి చిరంజీవికి ఘన సన్మానం

### వృత్తిలో అంకితభావంతో పని చేశారని కొనియాడిన రైతులు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్
మండల పరిధిలోని కలకోట గ్రామంలో ఏపీజీవీబీ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ బి చిరంజీవి శనివారం బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయా గ్రామాల రైతులు వారిని ఘనంగా సన్మానించారు. నాలుగు సంవత్సరాల పాటు ఆళ్లపాడు కలకోట మోటమర్రి గ్రామాల రైతులకు ఎంతో నమ్మకమైన సేవలు అందించి రైతులకు నష్టం లేకుండా రుణాలు సకాలంలో అందించి ప్రతి సంవత్సరం ఋణాలు రెన్యూవల్ చేసుకునేందుకు రైతులకు ఒక సిస్టం ప్రకారం తన కర్తవ్యాన్ని నిర్వహించి రైతులకు లాభదాయక మైనవంటి సూచనలు సలహాలు ఇచ్చి బ్యాంకు వద్దకు వెళ్ళి న రైతులకు సకాలంలో పనిచేసి తమ కర్తవ్యాన్ని ఒక బాధ్యత రహితమైన కృషి రైతులకు సేవలు రాత్రి ఉదయం పూటా సభలు నిర్వహించి గ్రామం లో ఇంటింటీ కి తిరిగి రైతులకు గతంలో బదిలీ పై వెళ్లిన మేనేజర్ ప్రదిప్ కుమార్ తో పాటు చిరంజీవి లు ఆవాగహాన కల్పించారని ఆళ్లపాడు మాజీ సర్పంచులు పారా లక్ష్మి నారాయణ మర్రి తిరుపతి రావు అన్నారు ఈరోజు వారికి బ్రాంచ్ నందు వారికి శాలువాతో సన్మానం చేసి వారి సేవలను గుర్తు చేసారు చిరంజీవి సేవలు రైతులకు ఎంతో అవసరం మని వారు చేసిన సేవలు మరువలేనివి ఆని అన్నారు వారు ఉన్నత స్థితి నుండి ఉన్నాత స్తాయి కి ఏదగలని వారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆళ్లపాడు రైతులు బండి నాగేశ్వరరావు బండి పుల్లయ్య బలగాని నాగరాజు మరీదు సైదులు చిట్టిమొదు నాగేశ్వరరావు నూతనంగా వచ్చిన మేనేజర్ శక్తివేలు క్యాష్యిర్ జ్యోతి బ్యాంకు సిబ్బంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్
మండల పరిధిలోని మోట మర్రి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్నా సందర్భంగా ఉపాధ్యా యులకు షీల్డ్ తో చిరు సత్కారం చేశారు. వారికి సహ కరించిన తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రధా నోపాధ్యాయులుగా పనిచేస్తున్నటువంటి ఎండి రహీముద్దీన్ పదవీ విరమణను ఘనంగా నిర్వహించారు. తోటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ సంఘాల నాయకులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఎస్జీటీగా గా ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్గా పీజీ హెడ్మాస్టర్గా వారు చేసిన సేవలని మూడు దశాబ్దాలుకు పైగా అతను అందించిన సేవలను తోటి ఉపాధ్యాయులను అంతా కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుని తనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ధర్మపురి శ్రీనివాస్‌కు ఘన నివాళులర్పించిన ఇంచార్జి బండి రమేష్

### డిఎస్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనిది : బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా మాజీ మంత్రిగా ఎంపీగా ధర్మపురి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు కొనియాడదగినవని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, అన్నారు శ్రీనివాస్ మృతికి సానుభూతి వ్యక్తం చేస్తూ శనివారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, లక్ష్మణ్, నయీమ్, కుక్కల రమేష్, మేకల రమేష్, నరసింహ యాదవ్, మధు గౌడ్, జాకీర్, రాజ్ పటేల్, థామస్, రజిత, జోజమ్మ, రేష్మ, తదితరులు పాల్గొన్నారు...

## బదిలీపై వెళ్తున్న అధికారిని సన్మానించిన బ్యాంక్ సిబ్బంది



టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ
చంద్రుగొండ మండలం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు మూడు సంవత్సరాలుగా ఫీల్డ్ ఆఫీసర్ గా సేవలందించి బదిలీపై వెళ్తున్న త్రినాద్ ని బ్యాంక్ సిబ్బంది మరియు బ్యాంకు మిత్రులు గ్రామ దీపికలు ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఏ.రవికుమార్ మాట్లాడుతూ ఫీల్డ్ ఆఫీసర్ గా తన విధులను ఎంతో కష్టమైన ఇష్టంగా చేస్తూ వచ్చిన ప్రతి ఖాతాదారునికి ఒక కుటుంబ సభ్యుడిగా గౌరవిస్తూ బ్యాంకుకు తన అమూల్యమైన సేవలు అందించడం జరిగిందని అదేవిధంగా ఎన్నో సమస్యలను బ్యాంకు మేనేజర్ వద్దకు రాకుండా తన వంతు కర్తవ్యంగా ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ఖాతాదారులకు సేవలు అందించడం ద్వారా తన యొక్క ముద్రను చంద్రుగొండ బ్రాంచ్ నందు ఉంచటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ నా తోటి ఉద్యోగిగా కాకుండా ఒక కుటుంబ సభ్యునిగా మాకు తోడ్పాటు అందిస్తూ ఎంతో నిబద్ధతతో పనిచేయటం జరిగిందని తెలిపారు. అదే విధంగా క్యాషియర్ కిషన్ మాట్లాడుతూ వచ్చిన ఖాతాదారులకు నొప్పించకుండా వారికి సేవలందించిన గొప్ప ఫీల్డ్ ఆఫీసర్ గా ఖాదాదారులకు గుర్తుండిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కల్పన,బ్యాంక్ సత్యం, బ్యాంక్ మిత్రలు పుష్పాంజలి,కుమారి,కృష్ణ ప్రసాద్,రామకృష్ణ సి.సి రాజేందర్,కోదుమూరు తిరుమలరావు, ఖాతాదారులు మల్సూర్ సంకాశంకర్, సంకాసునీల్, సాయి,సేమియా మరియు ఐకెపి సిబ్బంది వివోఏలు పాల్గొన్నారు.

## దళిత మైనర్ బాలుడిపై దాడి

దొంగతనం నెపంతో దళిత మైనర్ బాలుడిపై దాడికి పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) డిమాండ్ చేసింది. ఇటీవల హైదరాబాద్ నగర శివారులోనీ రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం కేసారం గ్రామానికి చెందిన 14 ఏళ్ల దళిత బాలుడు ఒక ఇంటి కాంపౌండ్ వాల్ ఎక్కి ఆ ఇంట్లోని చెట్టుకుగల దానిమ్మ పండు కోశాడని, అది గమనించిన ఆ ఇంటి యాజమాని బాలుడిని పట్టుకొని చేతులు కాళ్ళు తాడుతో కట్టేసి నేలపై పడేసి కొట్టడం దారుణమైన విషయమని బిహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గుండు కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ పేర్కొన్నారు. ఆ ఇంటి యజమాని మధుసూదన్ రెడ్డి రిటైర్డ్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడని, పిల్లలకు పాఠాలు చెబుతూ విద్యాబుద్ధులు నేర్పించే గురువు. బాలుడు చేసిన చిన్న తప్పుకు అతన్ని పట్టుకుని చేతులు, కాళ్ళు తాడుతో కట్టేసి నేలపై పడేసి పాశవికంగా కొట్టడం అనాగారికమైన చర్య అని, అతన్ని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పది రూపాయలు విలువ చేసే పండు కోసం ఏకంగా బాలుడిని కట్టేసి చితక్కొట్టారని వారన్నారు. ఈ విషయాన్ని బాధిత బాలుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ సకాలములో పోలీసులు స్పందించలేదని వారన్నారు.

# మాజీ మంత్రి డీ. శ్రీనివాస్ మృతి

### నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు
### నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
### హాజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
### ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్, సీపీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్
గత కొంత కాలంగా అస్వస్థతతో బాధపడుతున్న మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ గుండెపోటుకు గురై హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన పార్థివదేహాన్ని సాయంత్రం సమయంలో నిజామాబాద్ కు తరలించారు. డీ. శ్రీనివాస్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు, ఆయా సంఘాల ప్రతినిధులు సంతాపం ప్రకటించారు. నిజామాబాద్ లోని ప్రగతి నగర్ లో గల నివాసంలో డీ. శ్రీనివాస్ పార్థివ దేహాన్ని సందర్శనార్థం ఉంచగా, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ తదితరులు డీఎస్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుమారులైన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ లను పరామర్శించి సంతాపం తెలియజేశారు.

### ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నేడు అంత్యక్రియలు

సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన డీ. శ్రీనివాస్ అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని డీ. శ్రీనివాస్ కుటుంబీకులకు చెందిన స్థలంలో ఆదివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు ప్రగతి నగర్ లోని డీఎస్ నివాసం నుంచి అంతిమ యాత్ర ప్రారంభం అవుతుందని ఆయన సన్నిహితులు తెలిపారు. అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దరిమిలా సీ.పీతో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. అంత్యక్రియలు నిర్వహించే స్థలాన్ని సైతం కలెక్టర్ సందర్శించి, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో పాటు ఇతర ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు



అంత్యక్రియల్లో పాల్గొనేందుకు హాజరుకానున్న నేపథ్యంలో కలెక్టర్ నేతృత్వంలో జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమయ్యింది.

## డి.శ్రీనివాస్‌కు ఘన నివాళులర్పించిన పిసిసి కార్యదర్శి కొఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
మాజీ ప్రదేశ్ కాంగ్రెస్స్ అధ్యక్షులు డి. శ్రీనివాస్ ఆకస్మిక మరణం పట్ల సంతాపం తెలుపుతూ 114డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డిఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. రెండు పర్యాయలు ప్రదేశ్ కాంగ్రెస్స్ అధ్యక్షులు గా పంచాయితీరాజ్ మంత్రిగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సేవాలాందించారు. డిఎస్



మరణం పార్టీ కి తీరని లోటు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రత్యేక పాత్ర పోషించి రాని వక్తలు కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని, వారి ఆత్మకు శాంతి లభించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి, కొ ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ, పొదుగు అప్పారావు, ఫణింద్ర, రంగస్వామి, పి.అర్.నాయుడు, రామారావు, గోపాలచౌదరి సాయి, పొన్నం రజిత, రేష్మ, దివ్య, భాగ్యలు పాల్గున్నారు.

# లడఖ్‌లో ఆకస్మిక వరదలు.. నదిలో మునిగిన టి72 ట్యాంక్



లడఖ్‌లోని న్యోమా చుషుల్ ప్రాంతంలో శనివారం తెల్లవారు జామున వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఎసి) సమీపాన శ్యోక్ నదిలో ఆకస్మికంగా వరదలు సంభవించడంతో మిలిటరీ టి72 ట్యాంక్ మునిగిపోగా ఒక జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జెసిఒ) సహా ఐదుగురు జవాన్లు మునిగిపోయారని అధికారులు వెల్లడించారు. ఈ దురదృష్టకర ప్రమాదంపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రగాఢ విచారం వెలిబుచ్చారు. లెహ్‌కు 148 కిమీ దూరంలోని మందిర్ మోఢ్ సమీపంలో అర్ధరాత్రి సుమారు ఒంటి గంటకు ఒక ఎక్సర్‌సైజ్ సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు అధికారులు తెలియజేశారు. ‘శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఒక సైనిక శిక్షణ కార్యక్రమం నుంచి వస్తున్న ఒక సైనిక ట్యాంక్ తూర్పు లడఖ్‌లో ససేర్ బ్రంగ్సా సమీపాన శ్యోక్ నదిలో అకస్మాత్తుగా పెరిగిన నీటి ప్రవాహంలో చిక్కుకున్నది. రక్షక బృందాలు హుటాహుటిని ఆ ప్రదేశానికి వెళ్లాయి. కానీ అధిక నీటి ప్రవాహం వల్ల రక్షణ కార్యక్రమం విఫలమైంది. ట్యాంక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. తూర్పు లడఖ్‌లో విధి నిర్వహణలో ఉన్న సాహస సిబ్బందిని కోల్పోయినందుకు భారతీయ సైన్యం విచారం వెలిబుచ్చుతోంది. రక్షణ చర్యలు సాగుతున్నాయి’ అని లెహ్‌లోని ఆర్మీ పిఆర్‌ఒ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం పట్ల రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ‘ఎక్స్’ పోస్ట్‌లో సంతాపం వెలిబుచ్చారు. ‘లడఖ్‌లో ట్యాంక్‌తో నదిని దాటుతుండగా దురదృష్టకర ప్రమాదంలో సాహసులైన మన భారతీయ జవాన్ల ప్రాణ నష్టానికి ఎంతో విచారిస్తున్నాను’ అని రాజ్‌పాథ్ సింగ్ తెలిపారు.

### ఖర్గే, రాహుల్, ప్రియాంక సంతాపం

లడఖ్‌లో శ్యోక్ నదిలో ఆకస్మిక వరదలకు టి72 ట్యాంక్ మునిగిపోగా ఐదుగురు సైనికులు దుర్మరణం చెందడం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ‘లడఖ్‌లో ఒక నదిని టి72 ట్యాంక్‌తో దాటుతుండగా ఒక జెసిఒ సహా ఐదుగురు భారతీయ సాహస సైనికులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఎంతగానో విచారిస్తున్నాను’ అని ఖర్గే ‘ఎక్స్’ పోస్ట్‌లో తెలిపారు. జవాన్ల మరణ వార్త తీవ్ర విచారకరం అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఐదుగురు జవాన్ల కుటుంబాలకు ప్రియాంక గాంధీ కూడా సంతాపం తెలియజేశారు.

# ధర్మపురి శ్రీనివాస్ జీవిత, రాజకీయ ప్రస్థానం...



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

**నా తండ్రి, గురువు అన్ని మా నాన్నే... ఐ విల్ మిస్ యు డాడీ..**
**డీఎస్ మృతి పట్ల కొడుకు, ఎంపీ ధర్మపురి అర్వింద్ సోషల్ మీడియాలో ఎమోషనల్ నోట్ షేర్ చేశారు.**
**అన్నా.. అంటే నేనున్నా అని.. ఏ ఆపదలో అయినా ఆదుకునే శీనన్న ఇకలేరు..**
**ఐ విల్ మిస్ యూ డాడీ..!**
**నా తండ్రి, గురువు అన్నీ మా నాన్నే!**
**ఎదురొడ్డు, పోరాడు, భయపడకు అని నేర్పింది మా నాన్నే..**
**ప్రజలను ప్రేమించు, ప్రజలకొరకే జీవించు అని చెప్పింది మా నాన్నే. నాన్నా..!**
**నువ్వు ఎప్పటికీ నాతోనే ఉంటావు.. ఎప్పటికీ నా లోనే ఉంటావు.. అంటూ పోస్ట్ ను తండ్రి డీఎస్ ఉన్న తన ఫొటోను ఎంపీ అర్వింద్ సోషల్ మీడియా లో షేర్ చేసారు.**

ధర్మపురి శ్రీనివాస్ శనివారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఆయన 1948 సెప్టెంబర్ 25న జన్మించారు. ఆయనకు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు డి. సంజయ్ నిజామాబాద్ నగర మాజీ మేయర్. ప్రస్తుతం ఈయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అలాగే చిన్న కుమారుడు ధర్మపురి అరవింద్ బీజేపీ నుంచి నిజామాబాద్ రెండవసారి ఎంపీగా గెలిచి కొనసాగుతున్నారు. డి. శ్రీనివాస్ 1989, 99, 2004 లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పాటు సేవలందించారు. 2014 అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయన కొద్ది రోజుల పాటు ప్రభుత్వ సలహాదారుగా పనిచేశారు. ఆ తర్వాత రాజ్యసభ సభ్యునిగా కొనసాగారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. శనివారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురవడంతో ఆస్పత్రిలో మృతి చెందినట్లు తెలిసింది. ఆయన పార్థివ దేహాన్ని ఆస్పత్రి నుంచి బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీలోని ఆయన స్వగృహానికి తరలించి ప్రజల సందర్శనార్థం ఉంచారు.

## హెరిటేజ్ సిటీగా ఓరుగల్లు

(మొదటి పేజీ తరువాయి)..

వ్యవహరించరాదని తెలిపారు. ప్రారంభానికి సిద్ధం చేయాలని చెప్పారు.

### రూ.518.71 కోట్ల చెక్కుల పంపిణీ

స్వశక్తి మహిళలకు రూ.518.71 కోట్ల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంపిణీ చేశారు. సమీక్షా సమావేశానికి ముందు హన్మకొండ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, చీఫ్ సెక్రటరీ శాంతికుమార్, డీజీపీ రవి గుప్తా, విప్ డాక్టర్ రామచంద్రునాయక్,



మేయర్ గుండు సుధారాణి, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కె.ఆర్ నాగరాజు, మామిడాల యశస్వినిరెడ్డి, వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జయహో భారత్..




(మొదటి పేజీ తరువాయి)..

అప్పటికే కష్టాల్లో ఉన్న ఇండియాను రబాడ మరింత ఇబ్బందుల్లోకి నెట్టాడు.
భారీ షాట్ ఆడబోయిన ‘మిస్టర్ 360’ సూర్యకుమార్(3)..క్లాసెన్ క్యాచ్‌తో మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. 34 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన తరుణంలో బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందువచ్చిన అక్షర్‌పటేల్..కోహ్లీకి జతకలిశాడు. ఇక్కణ్నుంచి టీమ్‌ఇండియా ఇన్నింగ్స్ గాడిలో పడింది. వీరిద్దరు సఫారీ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పవర్‌ప్లే ముగేసి సరికి భారత్ 3 వికెట్లకు 45 పరుగులు చేసింది.
ఓవైపు సహచరులు నిష్క్రమించినా..కోహ్లీ పరిణతి కనబరిచాడు. ఇన్నింగ్స్ గాడిలో పడి ఊపందుకుంటున్న తరుణంలో అనవసర పరుగు కోసం ప్రయత్నించిన అక్షర్.. కీపర్ డికాక్ డైరెక్ట్ త్రోతో భారంగా పెవిలియన్‌కు వెళ్లాడు. దీంతో నాలుగో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే(27) అడపాదడపా భారీ షాట్లు ఆడే ప్రయత్నం చేశాడు. హాఫ్ సెంచరీ తర్వాత బ్యాటు ఝులిపించిన విరాట్..రబాడ 18వ ఓవర్లో ఓ భారీ సిక్స్, ఫోర్‌తో ఆకట్టుకున్నాడు. అదే ఊపులో జాన్సెన్‌ను అరుసుకుంటూ 19వ ఓవర్లో కోహ్లీ 4, 6 జోరు కనబరిచాడు. మరో భారీ షాట్ ఆడే క్రమంలో బౌండరీ వద్ద రబాడ క్యాచ్‌తో కోహ్లీ ఔట్ కావడంతో ఐదో వికెట్‌కు 57 పరుగుల పార్ట్‌నర్‌షిప్ ముగిసింది. 20వ ఓవర్ వేసిన నోకియా..దూబే, జడేజా(2)ను ఔట్ చేసి తొమ్మిది పరుగులే ఇచ్చుకోవడంతో టీమ్‌ఇండియా 7 వికెట్లకు 176 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌కు తెరపడింది.

### క్లాసెన్, డికాక్ పోరాడినా

భారత్ నిర్దేశించిన లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా సరైన శుభారంభం దక్కలేదు. 12 పరుగులకే ఓపెనర్ హెండ్రిక్స్(4), కెప్టెన్ మార్క్రమ్(4) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఓవైపు సహచరులు నిష్క్రమించినా..డికాక్ పోరాటాన్ని నమ్ముకున్నాడు. ఈ తరుణంలో కెప్టెన్ రోహిత్ బౌలర్లను మార్చి మార్చి ప్రయోగించినా లాభం లేకపోయింది. ఇంగ్లండ్‌తో గత మ్యాచ్‌లో విజృంభించిన స్పిన్నర్లు అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్ ఈ మ్యాచ్‌లో పూర్తిగా తేలిపోయారు. 13వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన డికాక్..కుల్దీప్ క్యాచ్‌తో ఔటయ్యాడు. ఆ తర్వాత క్లాసెన్ విశ్వరూపం ప్రదర్శించాడు. అక్షర్ పటేల్ వేసిన 15వ ఓవర్‌లో రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లతో ఏకంగా 24 ఫోర్లతో దుమ్మురేపాడు. మ్యాచ్ పూర్తిగా చేజారిందన్న తరుణంలో హార్దిక్..క్లాసెన్‌తో పాటు మిల్లర్‌ను ఔట్ చేసి మ్యాచ్‌ను మన వైపునకు తిప్పాడు.

### సూర్య సూపర్ క్యాచ్

చివరి ఓవర్ తొలి బంతికి హార్దిక్ వేసినలో ఫుల్‌టాస్‌ను మిల్లర్ లాంగాఫ్ దిశగా భారీ షాట్ ఆడాడు. అక్కడికి కొద్దిదూరంలో ఫీల్డింగ్ చేస్తున్న సూర్య పరిగెత్తుకుంటూ వచ్చి బౌండరీ లైన్‌కు ఇంచు దూరంలో బాడీని బ్యాలెన్స్ చేసుకుంటూ రన్నింగ్ క్యాచ్‌ను అందుకున్నాడు. కానీ అప్పటికే బౌండరీ లైన్ ఆవలకు వెళ్తున్నానని గ్రహించిన సూర్య వెంటనే బంతిని గాల్లోకి ఎగిరేసి బౌండరీ లైన్ ఆవలకు వెళ్లి మళ్లీ లోపలికి వస్తూ పట్టిన క్యాచ్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది.

### టీ20లకు కోహ్లీ గుడ్‌బై

భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికాడు. ఫైనల్లో దక్షిణాఫ్రికాపై విజయం సాధించిన తర్వాత కోహ్లీ ఈ విషయాన్ని వెల్లడించాడు. జట్టు విజయంలో కీలకమైన నేపథ్యంలో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకున్న కోహ్లీ మాట్లాడుతూ ‘ఇది నా కెరీర్‌లో చివరి టీ20 ప్రపంచకప్. ఏదైతే సాధించాలనుకున్నామో అది అందుకున్నాం. భారత్ తరఫున టీ20ల్లో ఇదే చివరి మ్యాచ్. ఇందులో ఎలాంటి రహస్యం లేదు. టీ20లను ముందుకు తీసుకెళ్లేందుకు యువ క్రికెటర్లు సిద్ధంగా ఉన్నారు. ఐసీసీ ట్రోఫీ కోసం ఏండ్లుగా ఎదురుచూశాం. రోహిత్‌కు ఇది తొమ్మిదో టీ20 ప్రపంచకప్ అయితే..నాకిది ఆరోది. భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోతున్నాం.

# గుజరాత్‌లో 7 చోట్ల సిబిఐ సోదాలు




జాతీయ వైద్య ప్రవేశ పరీక్ష నీట్ యుజి 2024 ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో గుజరాత్‌లోని ఏడు ప్రదేశాలలో సిబిఐ సోదాలు నిర్వహిస్తున్నట్లు శనివారం అధికారులు వెల్లడించారు. ఆనంద్, ఖేడా, అహ్మదాబాద్, గోధ్రా జిల్లాలలో విస్తరించి ఉన్న అనుమానితులకు చెందిన ప్రాంగణాలలో శనివారం ఉదయం సోదాలు ప్రారంభమయ్యాయని వారు చెప్పారు. నీట్ పేపర్ లీకేజీ కేసుతో సంబంధం ఉన్న జారండ్‌లోని హజారీబాగ్‌లో ఒక పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌తోపాటు ఒక హిందీ వార్తాపత్రిక జర్నలిస్టును శుక్రవారం సిబిఐ అధికారులు అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. మే 5న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) నిర్వహించిన నీట్ పరీక్ష కోసం ఒయాసిస్ స్కూలు ప్రిన్సిపాల్ ఎహసానుల్ హక్‌ను హజారీబాగ్ నగర సమన్వయకర్తగా నియమించారని వారు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఇంతియాజ్ ఇస్లాంను ఒయాసిస్ స్కూలుకు ఎన్‌టిఎ పరిశీలకుడిగా నియమించారని అధికారులు తెలిపారు. ప్రశ్నాపత్రం లీకేజీకి సంబంధించి జిల్లాకు చెందిన మరో ఐదుగురు వ్యక్తులను కూడా సిబిఐ ప్రశ్నిస్తున్నట్లు వారు చెప్పారు. ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్‌కు సహాయపడేందుకు ప్రయత్నించిన జర్నలిస్టు జమాలుద్దీన్ అన్సారీని అరెస్టు చేసినట్లు వారు చెప్పారు. నీట్ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటివరకు ఆరు ఎఫ్‌ఐఆర్‌లను సిబిఐ నమోదు చేసింది. వాటిలో ఒకటి కేంద్ర విద్యా శాఖ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఒక ఎఫ్‌ఐఆర్ నమోదు చేయగా మిగిలిన ఐదు ఎఫ్‌ఐఆర్‌లు వివిధ రాష్ట్రాలలో తాము చేపట్టిన దర్యాప్తు ఆధారంగా నమోదు చేసినవని అధికారులు తెలిపారు. బీహార్, గుజరాత్‌లో ఒక్కో కేసు చేపట్టగా రాజస్థాన్‌లో మూడు కేసులను సిబిఐ దర్యాప్తు చేపట్టింది.

## ఢిల్లీ మంత్రి ఆతిశీ పై పరువునష్టం కేసు

ఆమ్‌ఆద్మీ పార్టీ మహిళానేత , ఢిల్లీ మంత్రిఆతిశీపై శనివారం పరువునష్టం కేసు నమోదైంది. రౌస్ అవెన్యూ కోర్టులో ఢిల్లీ బీజేపీ మీడియా చీఫ్ ప్రవీణ్ శంకర్ కపూర్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. దీనిని కోర్టు విచారణకు స్వీకరించింది. కేసు విచారణ జులై 23న ప్రారంభమవుతుంది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సిఎం కేజ్రీవాల్ అరెస్ట్ అనంతరం మంత్రి ఆతిశీ ఓ సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ ఒక్కొక్క ఎమ్‌ఎల్‌ఎకు రూ. 25 కోట్లు ఆఫర్ చేస్తూ నేతలను కొనేందుకు ప్రయత్నిస్తుందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎమ్‌ఎల్‌ఎలకు డబ్బులు ఆశ చూపినట్టుగా తప్పుడు ఆరోపణలు చేసి బీజేపీ ప్రతిష్ఠను దిగజార్చారని, ఆప్ ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని ప్రవీణ్ శంకర్ కపూర్ పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066